www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

ఆదివారం
03-05-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 121

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

## రైతులను ఆదుకోవాలి

- అకాల వర్షాలతో నష్టపోయిన వారికి అండగా నిలవాలి
- మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు

రామాయంపేట, మే 2, (సిరి న్యూస్) ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మెదక్ పార్లమెం ట్ సభ్యులు రఘునందన్ రావు డిమాండ్ చేశారు. శనివారం నాడు రామాయం పేటలో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. గత 15 రోజుల క్రితం రామాయంపేట, నార్సింగి, చేగుంట పరిసర ప్రాంతా లలో కురిసిన వడగళ్ల వాన భారీ వర్షానికి నష్టపోయిన పంటలను స్వయంగా తాను పరిశీలించానన్నారు.

2






# వందేళ్ళు సేవ చేశా..
# ఇక సెలవు!

### కనుమరుగవనున్న బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్

- నిజాం పాలనలో నిర్మాణం
- కోత్వాల్ కుటుంబం ఉదారత
- ఎకరం పది గుంటల భూమిని రైల్వే సంస్థకు దానం
- అప్పట్లో ధాన్యం, ఉప్పు రవాణాకు ప్రసిద్ధి
- రెండవ రైల్వేలైన్ నిర్మాణంతో తొలగించే పరిస్థితి
- కొత్త స్టేషన్ ఏర్పాటయ్యేనా ?

### బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్‌కు కొత్తకళ వచ్చేనా ?



నిజాంకాలంలో నిర్మించిన రైల్వేస్టేషన్...శతాధిక సంవత్సరాలు పూర్తి చేసుకొని కనుమరుగవడానికి సిద్ధంగా ఉంది. వందేళ్ళ చరిత్ర కలిగిన ఈ రైల్వేస్టేషన్ రెండవ రైల్వేలైన్ నిర్మాణం కారణంగా తొలగించాల్సి వస్తోంది... శిథిలావస్థకు చేరుకున్నా...అరకొర వసతులు ఉన్నా... పదిహేనేళ్ళుగా స్టేషన్ మాస్టర్ లేకున్నా వేలాది మంది ప్రయాణీకులకు సేవలం దిస్తోంది..సరిగా 1925 సంవత్సరంలో ఈ రైల్వేస్టేషన్ నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం రైల్వేలైన్ ఆధునీకరణ, రెండవ లైన్ నిర్మాణంలో పురాతన ఆనవాళ్ళను కోల్పోవాల్సి వస్తుంది. అప్పట్లో ఈ స్టేషన్ నిర్మాణానికి కోత్వాల్ కుటుంబీకులు ఎకరం పది గుంటల భూమిని దానం ఇవ్వడంతో ఇక్కడ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్ పై ★సిరి★ అందిస్తున్న ప్రత్యేక కథనం..

3

(బుచ్చిరెడ్డి జనార్ధన్‌రెడ్డి)
తూప్రాన్, మే 2 (సిరిన్యూస్)



అభివృద్ధి కోసం కలిసికట్టుగా
## ముందుకు రావాలి

- గుమ్మడిదల మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల నియామకం
- కో ఆప్షన్ సభ్యుల ఏకగ్రీవంగా ఎన్నిక
- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

4

## రైతు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర

- దళారులను దూరంగా ఉంచండి
- ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి

4

## తెల్లాపూర్‌లో ఘనంగా 'సి స్పోర్ట్స్ కాంప్లెక్స్' ప్రారంభం

- మంత్రి గడ్డం వివేక్ చేతుల మీదుగా ప్రారంభం
- పేద పిల్లలకు ఉచిత శిక్షణ

రామచంద్రపురం, మే 2 (సిరి న్యూస్): తెల్లాపూర్‌లో అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన 'సి స్పోర్ట్స్ కాంప్లెక్స్'ను రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు, క్రీడాకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ మాట్లా డుతూ, "ఇంత సమగ్ర సదుపాయాలతో ఉన్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ అరుదుగా కనిపిస్తుంది. కష్టపడి ఎదిగి సమాజానికి సేవ చేయడం గొప్ప విషయం. ఇక్కడి నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయార వ్వాలి. ఇంగ్లీష్ బోధన కూడా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం. ఈ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వ మద్దతు తీసుకురావడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను" అని తెలిపారు. అదే సమ యంలో, "నాకు ముఖ్యమం త్రి కావాలనే కోరిక లేదు. సమాజానికి ఉపయోగపడే పనులు చేయడమే నా లక్ష్యం" అని మంత్రి స్పష్టం చేశారు.

2

